ఉత్సాహంగా న్యూఇయర్‌కు స్వాగతం

- యువత పటాకులు కాల్చి, కేక్‌లు కట్ చేసి..
- కిటకిటలాడిన ఆలయాలు, చర్చిలు
- అధికారులకు శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది

నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో భక్తుల క్యూ

బోధన్ చక్రేశ్వర శివాలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల్లో ఆలయ ఈవో, పాలకమండలి ప్రతినిధులు

నిజామాబాద్ స్పోర్ట్స్/ ఖిలీల్‌వాడి/ నిజామాబాద్ క్రైం, జనవరి 1 : ఆంగ్ల నూతన సంవత్సరానికి ప్రజలు ఉత్సాహంగా స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి యువత పటాకులు కాల్చి, కేక్‌లు కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ ఏడాదంతా తమకు మంచి జరగాలని కోరుతూ సోమవారం ఉదయం ప్రజలు ఆలయాలకు తరలివెళ్లారు. దీంతో నగరంలోని పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొన్నది.

జిల్లా మరింత పురోగతి సాధించాలి : కలెక్టర్

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్‌లో ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది జిల్లా అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ జయరాం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డీసీపీకి సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ యాదిరెడ్డి, జడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీవో చందర్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, వినోద్‌కుమార్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, జిల్లాస్థాయి అధికారులు సింహాచలం, జయసుధ, యోహాన్, రమేశ్, డాక్టర్ సుదర్శన్, రవీందర్, వాజిద్ హుస్సేన్, టీఎన్జీవోస్ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, పెన్షనర్ల సంఘం, సీనియర్ సిటిజన్స్ సంఘం ప్రతినిధులు, లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తాహెర్‌బిన్ హందాన్ నేతృత్వంలో ఆఫీసర్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, బాపూజీ వచనాలయం కమిటీ ఉన్నారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య దివ్యాంగ విద్యార్థులతో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపగా.. కలెక్టర్ కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు.

కలెక్టర్ సూచనకు విశేష స్పందన.. విద్యార్థులకు దుప్పట్లు, నోట్‌బుక్‌ల అందజేత

తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు పూల బొకేలకు బదులుగా నోట్‌బుక్కులు, దుప్పట్లు, పెన్నులను అందజేయాలని కలెక్టర్ ముందుగానే సూచించారు. దీనికి విశేష స్పందన లభించింది. దీంతో అధికారులు, సిబ్బంది, ప్రముఖులు, వివిధ సంఘాల వారు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపి పెద్ద సంఖ్యలో దుప్పట్లు, నోట్‌బుక్కులు, పెన్నులను అందజేశారు. కలెక్టర్ వీటిని సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు అందజేయాలని ఆదేశిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర శాఖ అధికారులకు అందజేశారు. స్నేహ సొసైటీ పాఠశాలలోని దివ్యాంగులకు సైతం వీటిని అందజేశారు.

కోటి ఆశలతో కొత్త సంవత్సరం .. కిటకిటలాడిన ఆలయాలు

నిజామాబాద్ కల్చరల్/ నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి, జనవరి 1 : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. ఈ ఏడాదంతా తమకు మంచి జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని ఉత్తర తిరుపతి క్షేత్రం, నీలకంఠేశ్వరాలయం, జెండా బాలాజీ ఆలయం, మార్కండేయ ఆలయం, గాయత్రీ మాత ఆలయం, సుభాష్‌నగర్ రామాలయం, శివారులోని సారంగపూర్ హనుమాన్ ఆలయం, మాధవనగర్ సాయిబాబా తదితర ఆలయాల్లో భక్తుల సందడి నెలకొన్నది. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బీ), బర్దిపూర్, ఇందల్వాయి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని చర్చి, వినాయక్‌నగర్‌లోని ఫెయిత్ బాప్టిస్ట చర్చిలో రెవరెడ్ అబ్రహం, పాస్టరమ్మ రేచల్ ఆధ్వర్యంలో క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

ఆలయాలు, చర్చిల్లో ..

బోధన్/ఆర్మూర్‌టౌన్/మాక్లూర్, జనవరి 1: నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా బోధన్ పట్టణంలోని చక్రేశ్వర శివ మందిరానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అభిషేకాలు, అన్నపూజ, మహా హారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్మూర్ నవనాథ్ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయం, మాక్లూర్ మండలం అడవి మామిడిపల్లిలోని అపురూప వేంకటేశ్వర ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.

మాక్లూర్ మండలంలోని మానిక్‌బండార్, క్రీస్తునగర్, బోర్గాం(కె), జ్యోతినగర్, గడ్వాల క్యాంపు , ఆర్మూర్ మండలంలోని పిప్రిలో ఎల్ షద్దాయ్ చర్చిలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. కేకును కట్ చేసి పంపిణీ చేశారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

జిల్లాలో పోలీసుల భారీ బందోబస్తు

- మూడు డివిజన్లలో 79 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 1 : న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31న నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని మూడు డివిజన్లలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో ఏసీపీల పర్యవేక్షణలో 32 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, నాలుగు స్పెషల్ పార్టీ బృందం, సివిల్ సిబ్బంది మొత్తం 750 మంది ఆధ్వర్యంలో బందోబస్తు, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ పెట్రోలింగ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 79 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

పెళ్లి రోజు, నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సతీసమేతంగా పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నారు.
- వేల్పూర్, జనవరి 1

యూనిఫాం కుట్టేందుకు సీల్డ్ కొటేషన్ల ఆహ్వానం

ఇందల్వాయి, జనవరి 1 : మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలుర, బాలికల యూనిఫామ్‌లు కుట్టేందుకు దర్జీల నుంచి సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త టి.సంపత్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న దర్జీలు, సంస్థలు ఈనెల 8వ తేదీలోగా ఇందల్వాయిలోని పాఠశాలలో ప్రిన్సిపాల్‌కు సీల్డ్ కొటేషన్లు అందజేయాలని సూచించారు. కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. టెండర్ ఫారాల కోసం ప్రిన్సిపాల్ 8501913274 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మల్లన్న ఆలయ జాతర

ధర్పల్లి, జనవరి 1 : మండలంలోని హోన్నాజీపేటలో మల్లన్న జాతరను సోమవారం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లి, స్వామివారిని దర్శించుకున్నారు. మల్లన్నకు ఆచార సంప్రదాయాల ప్రకారం పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

ఇందల్వాయి, జనవరి 1 : మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన గూండ్ల నడ్పి సాయిలు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. సోమవారం అంత్యక్రియలు నిర్వహించగా.. బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి, గూండ్ల నరేశ్, తొగరి సాయిలు, బొల్లారం చిన్నగంగారాం తదితరులు పాల్గొన్నారు.

రేపు అయ్యప్ప మాలధారుల ఇరుముడి

కోటగిరి, జనవరి 1 : అయ్యప్ప మాలధారణ ధరించి 41 రోజుల పాటు నిష్ఠగా దీక్ష చేపట్టిన మాలధారులు ఈ నెల 3వ తేదీన కోటగిరి, పొతంగల్‌లో ఇరుముడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు గురుస్వాములు బీర్కూర్ గంగాధర్, సూదం శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం నుంచే ఇరుముడి కార్యక్రమం ప్రారంభమవుతుందని, మాలధారులు, భక్తులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అక్బర్‌నగర్‌లో భారత్ వికసిత్ సంకల్పయాత్ర

రుద్రూర్, జనవరి 1 : మండలంలోని అక్బర్‌నగర్‌లో భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించారు. కిసాన్ యోజన పథకం ద్వారా రైతులు రూ.6 వేలు పొందవచ్చని, 2018 డిసెంబర్ వరకు పట్టాదారు పాస్‌బుక్ ఉన్నవారు అర్హులని వ్యవసాయాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలగంగాధర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆధార్‌లో అడ్రస్ మారినా దరఖాస్తు ఇవ్వొచ్చు

ధర్పల్లి, జనవరి 1 : ఆధార్‌కార్డులో ప్రస్తుతం నివాసముంటున్న అడ్రస్ కాకుండా ఇతర అడ్రస్ ఉన్నప్పటికీ ప్రజాపాలనకు సంబంధించి దరఖాస్తు ఇవ్వవచ్చని డీఎల్పీవో నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజాపాలనను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

మోస్రా (చందూర్) జనవరి 1 : చందూర్, మోస్రా మండలాల్లోని దివ్యాంగులు సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని చందూర్, మోస్రా ఎంపీడీవోలు నీలావతి, భారతి సోమవారం తెలిపారు. మీ సేవ కేంద్రాల్లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

తప్పిపోయిన బాలిక అప్పగింత

నందిపేట్, జనవరి 1: మండలంలోని బజార్‌కొత్తూర్ గ్రామంలో తప్పిపోయిన ఏడేండ్ల బాలికను పోలీసులు సోమవారం తల్లిదండ్రులకు అప్పగించారు. బజార్‌కొత్తూర్ సమీపంలోని పంట పొలాలను ఆనుకొని ఉన్న రోడ్డుపై బాలిక గ్రామస్తులకు కనిపించింది. వారు గ్రామంలోకి తీసుకువచ్చి వివరాలు అడగగా ఏమీ చెప్పలేకపోయింది. బాలికకు అల్పాహారం తినిపించి పోలీసులకు అప్పగించారు. పోలీసులు బాలికను ఆమె తండ్రి రమాసిస్‌కు అప్పగించారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

నిజామాబాద్ క్రైం, జనవరి 1 : నిజామాబాద్ నగరానికి చెందిన ఓ ఆటోడ్రైవర్ ఆదివారం మధ్యాహ్నం బాసర గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఆస్మీకాలనీకి చెందిన షేక్ అక్బర్ అనే యువకుడు ఆటోడ్రైవర్‌గా పని చేసేవాడు. నగరంలోని బస్టాండ్ ఆటో యూనియన్‌లో సభ్యుడిగా కూడా ఉన్నాడు. రోజూ మాదిరిగానే ఆదివారం ఇంట్లో నుంచి ఆటో తీసుకొని బయల్దేరిన అక్బర్.. నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది బ్రిడ్జిపై తన ఆటో నిలిపి, నదిలోకి దూకినట్లు ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు. ప్రత్యక్ష సాక్షుల్లో ఇద్దరు అతడిని కాపాడేందుకు నీటిలో దూకారు. కొద్దిసమయానికి అక్బర్‌ను నదిలో నుంచి బయటికి తీయగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి జేబులోని ఆటో యూనియన్ ఐడీ కార్డు ఆధారంగా బాసర పోలీసులు నిజామాబాద్‌లోని మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. అక్బర్‌కు ఆర్థిక ఇబ్బందులు ఉండడంతోనే సూసైడ్ చేసుకున్నట్లు అతడి స్నేహితులు తెలిపారు.

స్నేహ సొసైటీ దివ్యాంగ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

అదనపు డీసీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు సిబ్బంది

ఆర్మూర్ మండలం పిప్రి చర్చిలో ..

భక్తిశ్రద్ధలతో వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

విగ్రహ ఊరేగింపులో పాల్గొన్న గ్రామస్తులు

ఇందల్వాయి, జనవరి 1 : మండలంలోని దూస్‌గాంలో కట్టమీది వీరాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఉత్సవాలను నిర్వహించనున్నట్లు సర్పంచ్ శివారెడ్డి తెలిపారు. 2న ప్రత్యేక పూజలు, ఈనెల3న వేదపండితుడు ప్రదీప్‌శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉటుందని తెలిపారు. ప్రతిష్ఠాపనోత్సవానికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

బాల్కొండ/భీమ్‌గల్/మాక్లూర్/ ఇందల్వాయి, జనవరి 1: బాల్కొండ మండల కేంద్రంలో సోమవారం శ్రీ రమణ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ నిర్వహించారు. అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో స్వాములు పడిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. మాక్లూర్ మండల కేంద్రంలో అయ్యప్ప మందిరం నుంచి మాదాపూర్‌లోని రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న అయ్యప్ప గుట్టపైన కాషాయ జెండాను ఎగురవేశారు. గుట్టపైన అయ్యప్ప ఆలయాన్ని నిర్మించాలనే ఉద్దేశంలో 18 ఏండ్ల క్రితం జెండా ఆవిష్కరించారు. ఏటా జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా గుట్టపై పడిపూజ నిర్వహిస్తున్నామని గురుస్వామి గంగారాం తెలిపారు. భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. డిచ్‌పల్లి మండలంలోని యానంపల్లిలో అయ్యప్ప మహాపడిపూజ అర్చకుడు అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

ఘనంగా మల్లన్న స్వామి కల్యాణం

బషీరాబాద్‌లో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

కమ్మర్‌పల్లి/వేల్పూర్, జనవరి 1: కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్‌లో మల్లన్న స్వామి జాతరోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం మల్లన్న స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు ముత్తెన్న, కార్యదర్శి రాజు, చింటూ, కులసంఘ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు. వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ సమీపంలో ఉన్న సంత మల్లన్న జాతరోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథం (సిడీ)ని ఊరేగించారు.

అంక్సాపూర్‌లో రథోత్సవం..

వాలీబాల్ క్రీడాకారులకు దుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి, జనవరి 1 : మండల కేంద్రంలోని వాలీబాల్ క్రీడాకారులకు స్థానిక మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి హారిక-అశోక్ దుస్తులు వితరణ చేశారు. ఎంపీటీసీ దంపతులను వాలీబాల్ క్రీడాకారులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు

అందుబాటులో దరఖాస్తు ఫారాలు

శక్కర్‌నగర్, జనవరి 1: ప్రజాపాలన దరఖాస్తు ఫారాల కొరత లేదని బోధన్ మున్సిపల్ కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దరఖాస్తుల ఫారాలు బయట కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తు ఫారాలను ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అందచేయాలని సూచించారు.

నేడు ప్రజాపాలన గ్రామసభ

బాల్కొండ, జనవరి 1: ప్రజాపాలనలో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాల్కొండ జీపీలో 16 కౌంటర్లు, ఎంపీడీవో కార్యాలయంలో 8 కౌంటర్లు, మహాలక్ష్మీ మందిరం వద్ద 8 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలి

ఎడపల్లి, జనవరి 1: రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలను కోరుతూ మండల కేంద్రంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకుడు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం నిరాహార దీక్ష నిర్వహించారు. మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి బోధన్- నిజామాబాద్‌కు చాలా మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, రైల్వేస్టేషన్‌ను మూసివేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి శక్కర్‌నగర్, ఎడపల్లి రైల్వేస్టేషన్‌ను పునరుద్ధరించాలని కోరారు.

అమరులకు నివాళి

ఆర్మూర్‌టౌన్, డిసెంబర్1: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భీమా కోరేగావ్ అమరవీరుల స్థూపం వద్ద దళిత సంఘాల నాయకుడు పింజ అశోక్ నాయకులతో కలిసి సోమవారం నివాళులర్పించారు. కుల వివక్ష చూపించిన పీష్వా రాజులపై మహార్ పోరాట యోధుల యుద్ధ విజయానికి చిహ్నమే భీమా కోరేగావ్ అని తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన

ఏర్గట్ల, జనవరి 1: మండల కేంద్రంలో శివ మార్కండేయ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ఠాపన సోమవారం ఘనంగా నిర్వహించారు. గతనెల 30న ప్రారంభమైన ఉత్సవాలు సోమవారం ముగిశాయి. ఆలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. స్థానిక పద్మశాలీ సంఘ సభ్యులతోపాటు పురోహితులు, నవ గ్రహాలను సొంత కర్చులతో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహాలకు పూజలు చేస్తున్న పురోహితులు

బదిలీపై వెళ్లిన సీఐ దంపతులకు సన్మానం

శక్కర్‌నగర్, జనవరి 1: బోధన్ పట్టణంలో సీఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన బీడీ ప్రేమ్‌కుమార్ దంపతులను శక్కర్‌నగర్ సీఎస్ఐ చర్చి ప్రతినిధులు నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం సన్మానించి బహుమతి అందజేశారు. చర్చి ఫాదర్ రెవరెండ్ ఎం.ప్రభాకర్, రెవరెండ్ అనీల్ కుమార్, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

శక్కర్‌నగర్, జనవరి 1: బోధన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ రాయల్ వారిచే నిరుపేదలకు అన్నదానం చేశారు. బస్టాండ్‌లో మీల్స్ ఆన్ వీల్స్ పేర నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టారు. లయన్ రమేశ్ పవార్ మనవడి పుట్టిన రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఈ కార్యక్రమం నిర్వహించారు.

అయోధ్య రాముడి అక్షింతల శోభాయాత్ర

నగరరంలోని లక్ష్మీప్రియనగర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

నీలా గ్రామంలో అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు

నిజామాబాద్ కల్చరల్/ మోస్రా (చందూర్)/రెంజల్/ నవీపేట, జనవరి 1 : అయోధ్య రాముడి పూజిత అక్షింతలు గ్రామాలకు చేరుకోగా.. సోమవారం డప్పు వాయిద్యాల మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా గ్రామాలు జైశ్రీరాం నామస్మరణతో మార్మోగాయి. జిల్లా కేంద్రంలోని లక్ష్మీప్రియనగర్ కాలనీ పరిధిలోని పలు కాలనీల్లో అక్షింతలకు శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈనెల 22న అయోధ్యలో రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠాపనత్సోవం సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అక్షింతలు పంపినట్లు వీహెచ్‌పీ ప్రతినిధి రాంనరేశ్ కుమార్ తెలిపారు. నగరంలోని సుభాష్‌నగర్ రామాలయం వద్ద అభివృద్ధి కమిటీ ప్రతినిధులు సోమవారం రాములవారి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సరళా మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శోభా నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మోస్రా మండలంలోని చింతకుంటలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ విమలా లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామానికి చేరుకున్న అయోధ్య రాముడి పూజిత అక్షింతలతో గ్రామంలో సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. వైస్ ఎంపీపీ క్యాతం యోగేశ్, ఉపసర్పంచ్ నాగభూషణం, మాజీ ఎంపీటీసీ గంగాకిషన్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.నవీపేట మండల కేంద్రంలో స్థానిక నాయకులు ఇంటింటికీ అయోధ్య అక్షింతలను అందజేశారు. స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, GOPIDIWAD RAJA REDDY R/o. 4-3-216/8/7, NARASIMHA NAGAR, BHAINSA, NIRMAL, TS. Changed My Name As GOPIDI RAJA REDDY S/o. GOPIDI RAJA REDDY.
NT-319312

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కరాటే పోటీల్లో పతకాలు ..

శక్కర్‌నగర్, జనవరి1: డిసెంబర్ 31న హైదరాబాద్‌లోని బండ్లగూడలో షోటాన్ కరాటే అండ్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో బోధన్‌కు చెందిన తేజస్వినితోపాటు పలువురు విద్యార్థులు పతకాలు సాధించారు. బీటెక్ విద్యార్థిని తేజస్విని సిల్వర్ మెడల్ సాధించింది. స్పారిన్ విభాగంలో హనుమంతు శుభం గోల్డ్ మెడల్, నిఖిల్ సిల్వర్ మెడల్, విష్ణు సిల్వర్ మెడల్, మహిళల కటాఫ్ విభాగంలో పల్లవి గోల్డ్‌మెడల్, కృషిత సిల్వర్ మెడల్, కృతిక బ్రాంజ్ మెడల్, చిల్డ్రన్స్ విభాగంలో నితిన్ గోల్డ్‌మెడల్, సాకేత్ సిల్వర్ మెడల్ సాధించారు. వీరిని కరాటే మాస్టర్లు పల్లవి, ఖయ్యూం అభినందించారు.

సిల్వర్ మెడల్‌తో తేజస్విని